క్లుప్తంగా

కుప్పం అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.66 కోట్లు



రూ 5 కోట్లతో నిర్మించిన మున్సిపాలిటీ భవనం

కుప్పం: కుప్పం నియోజకవర్గం అభివృద్ధి దిశగా పయనిస్తోంది. మేజర్ పంచాయతీగా ఉన్న కుప్పంను ప్రస్తుత ప్రభుత్వం మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూ.66 కోట్లు మంజూరు చేసింది. నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చేసింది. నియోజకవర్గంలో గ్రామాన్నింటా తాగునీటి సమస్యల్ని పరిష్కరించింది.

రూ5 కోట్లతో మున్సిపల్ భవనాల నిర్మాణం

మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ కావడంతో పాలనకు భవనాలు సమస్యగా మారింది. దీంతో ముఖ్యమంత్రి కేటాయించిన ప్రత్యేక నిధుల్లో భవన నిర్మాణానికి రూ.5 కోట్లు కేటాయించి నిర్మాణాలు సైతం పూర్తి చేసి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ఇటీవల ప్రారంభించారు. ఎన్నికల కాగానే పాలన నూతన భవనాల్లోకి మార్చేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. నియోజకవర్గంలో అర్ధంతరంగా ఆగిపోయిన హంద్రీ-నీవా కాలువ పనులు పూర్తి చేసి కృష్ణా జలాలను కుప్పం తీసుకొచ్చారు. 110 చెరువులకు నీటిని నింపాలనే ప్రజల ఆకాంక్షను నెరవేర్చింది. చంద్రబాబు హయాం నుంచి పట్టణంలో 30 ఏళ్లుగా నలుగుతున్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి అన్ని అవరోధాలు అధిగమించింది. పట్టణంలోని రైల్వేగేటు వద్ద, డికేపల్లె రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణాలు పూర్తి చేసింది.

రామానుజాచార్య జయంతి ఉత్సవాలు



ప్రత్యేక అలంకరణలో రామానుజాచార్య విగ్రహం

గుడుపల్లె: శ్రీ రామానుజాచార్య జయంతి ఉత్సవాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. మండలంలో కనమనపల్లెలోని శ్రీదేవి భూదేవి శ్రీనివాసస్వామి ఆలయంలో శ్రీ రామానుజాచార్య విగ్రహాలను ప్రత్యేకంగా వివిధ రూపాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ, మంగళవాయిద్యాల హోరు నడుమ ఆలయం చుట్టూ ఉత్సవ మూర్తులను ఊరేగించారు. రామానుజాచార్యుల విరచిత కీర్తనలు ఆలపించారు. భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.

ఒక ఈతలో ఐదు మేకపిల్లలకు జన్మ!



ఐదు పిల్లలతో తల్లి మేక

రొంపిచెర్ల: ఒకే ఈతలో మేక ఐదు పిల్లలను ఈనిన సంఘటన రొంపిచెర్ల మోటుమల్లెల గ్రామ పంచాయతీ నగిరి దళితవాడలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు.. రైతు గాలి శ్రీనివాసులు మూగజీవాల పెంపకంపై ఆధారపడి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇంట్లో ఉన్న 20 మేకలను మూడు నెలల క్రితం విక్రయించారు. ఒక మేకను మాత్రం మూడు నెలలుగా మేపుతున్నాడు. ఆ మేక ఆదివారం రాత్రి ఐదు మేక పిల్లలను ఈనింది. వీటిలో నాలుగు మగవి, ఒక ఆడ మేక పిల్ల ఉన్నాయి. మొదటి ఈతలో రెండు, రెండవ ఈతలో మూడు పిల్లల్ని ఈనిన మేక మూడవ ఈతలో ఏకంగా ఐదు పిల్లలను ఈనడం గమనార్హం! మేక పిల్లలన్నీ ఆరోగ్యంగా ఉన్నాయి. అయితే అవి చాలా తక్కువ బరువుతో ఉన్నాయి.గ్రామస్తులు వీటిని ఆసక్తిగా చూసి వెళ్తున్నారు.

గంగమ్మకు పూజలు

బంగారుపాళెం: మండలంలోని పెరుమాళ్లపల్లెలో ఆదివారం గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి వార్షిక పూజాకార్యక్రమంలో భాగంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం అమ్మవారి మూలవిగ్రహాన్ని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

మారిన పలమనేరును చూసి ఓటేస్తాం!

- ప్రజల ముంగిటకే అందుతున్న పలు ప్రభుత్వ సేవలు
- మారిన ప్రభుత్వ స్కూళ్లు, ప్రభుత్వ ఆస్పత్రులు
- డీబీటీ ద్వారా సంక్షేమానికి అందిన మొత్తం రూ.1,615 కోట్లు
- నాన్ డీబీటీ ద్వారా రూ.595 కోట్లతో అభివృద్ధి
- నాలుగున్నరేళ్లలో అభివృద్ధి, సంక్షేమానికి మొత్తం రూ.2,635కోట్లు
- ఇది కాదా అభివృద్ధి అంటున్న బయటి ప్రాంతాల వారు, స్థానికులు

పలమనేరు: ప్రస్తుత ప్రభుత్వ పాలనలో పలమనేరు నియోజకవర్గం ఎంతో మారింది. గత ప్రభుత్వ పాలనలో పాలకులు ఏం చేశారు? ప్రస్తుత ప్రభుత్వం ఐదేళ్లలో ఏం చేసిందనేది బేరీజు వేసుకుని తేడా ఏమిటో ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారు. రైతుభరోసా కేంద్రాలతో రైతుల దరికే విత్తనాలు, ఎరువులు, ఇళ్ల ముంగిటకే వైద్యసేవలు, నాడు-నేడుతో రూపురేఖలు మారిన బడులు, ఆస్పత్రులు, గ్రామ సచివాలయాల్లోనే ప్రజలకు అందుతున్న సేవలు, ఇంటివద్దకే రేషన్ సరుకులు.. ఇలా ఎన్నో సేవలు ప్రజల ముంగిట చేరాయి. అలాగే ఆయా గ్రామాల్లో కనిపిస్తున్న సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, బాగుపడిన రోడ్లు, జగనన్న పాలవెల్లువ సెంటర్లు..మొదలైనవి అభివృద్ధికి నిలువెత్తు సాక్ష్యంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కోవిడ్‌లో తమను కాపాడింది ప్రస్తుత ప్రభుత్వమేనని పొరుగు రాష్ట్రాల నుంచి ఇక్కడ ఓటేసేందుకు వచ్చిన వారు చెబుతున్నారు.

జగనన్న పక్కా గృహాలపై ఇదీ లెక్క

గత ప్రభుత్వ హయాంలో పంచాయతీకి నాలుగైదు ఇళ్లు మాత్రమే మంజూరయ్యేవి. అవి కూడా అవికూడా ఆ పార్టీ వారికి మాత్రమే. కానీ ప్రస్తుత ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలోని మున్సిపాలిటీ, ఐదు మండలాల్లో మొత్తం 13,307 ఇళ్లను మంజూరు చేశారు. వీటిల్లో 9180 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. వీటితోపాటు 12,723మందికి అనుభవ ధ్రువపత్రాలను ప్రభుత్వం అందజేసింది.



పలమనేరులో నాలుగువేల ఇళ్ల జగనన్న కాలనీ

జనం ముంగిటే సేవలు

గ్రామ సచివాలయాలలో 545 పౌరసేవలు లభిస్తుండగా, ఇందులో 400 వరకూ ప్రజలకు గ్రామాల్లోనే అందుబాటులోకి వచ్చాయి. అలాగే 'జగనన్నకు చెబుదాం' ద్వారా ఎలాంటి సమస్యలైనా పరిష్కరించేందుకు గ్రామాల్లో సమావేశాలను నిర్వహించి వాటిని పరిష్కరిస్తున్నారు.

సంతోషంగా రైతన్నలు

ఆర్‌బీకేలతో ఎరువులు, నాణ్యమైన విత్తనాలు, పంటల సాగుకు సలహాలు-సూచనలు, క్షేత్రస్థాయిలో రైతులకు శిక్షణ, ఉచిత పంటల బీమా ..తదితర సేవలు రైతన్నల దరిచేరాయి. తద్వారా 60వేల మందికి పైగా రైతులకు మేలు చేకూరింది. నియోజకవర్గంలో రెండు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను రూ.11 కోట్లతో గంగవరం, బైరెడ్డిపల్లె మండలాల్లో నిర్మించారు. వీటి ద్వారా 1600మంది రైతులకు లబ్ధి కలిగింది. రూ.16 మల్టిపుల్ గోదాములను రూ.6.40 కోట్లతో నిర్మించారు. ఆయా రైతులు పండించిన పంటలను గోదాములో ఉంచుకునే వెసులుబాటు లభించింది. రైతులు పండించిన పంటలు, శాస్త్రవేత్తల సలహాలు, భూసార పరీక్షల కోసం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో రూ.50లక్షలతో డాక్టర్ వైఎస్సార్ అగ్రి ల్యాబ్‌ను నిర్మించారు. రైతులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్ కోసం నియోజకవర్గంలో రూ.75కోట్లతో మూడు సబ్‌స్టేషన్లు, రూ.69కోట్లతో 132 కేవీ సబ్‌స్టేషన్ల నిర్మాణం సాగుతోంది. ఫలితంగా ఉచిత విద్యుత్‌కు ఢోకా లేకుండా పోయింది.

నియోజకవర్గంలో

- మొత్తం మండలాలు : 5
- మొత్తం జనాభా : 3,32,245 (2011 జనాభా లెక్కల ప్రకారం)
- ప్రస్తుత జనాభా: 3.50 లక్షల వరకు
- మొత్తం ఓటర్లు : 2,59,231



కల్లాడులోని సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్, పాలకేంద్రాలు



మండిపేట కోటూరుకు వేసిన తారురోడ్డు



పత్తికొండ వద్ద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

నియోజకవర్గంలో సంక్షేమ పథకాలకు : రూ.2,210 కోట్లు

- 25 రకాల సంక్షేమ పథకాలకు డీబీటీ ద్వారా లబ్ధిదారులకు: రూ. 1,615కోట్లు
- నాన్‌డీబీటీ ద్వారా 1.93లక్షలమందికి : రూ.595 కోట్లు
- డీబీటీ, నాన్‌డీబీటీ ద్వారా లబ్ధి : రూ.2,210 కోట్లు
- మొత్తం 92 గ్రామ సచివాలయాలకు : రూ.34.95కోట్లు
- 88 రైతుభరోసా కేంద్రాలకు : రూ. 19.18 కోట్లు
- 57వైఎస్సార్‌హెల్త్ క్లినిక్‌లకు : రూ. 10కోట్లు
- 12 పాలసేకరణ కేంద్రాలకు : రూ.4.48కోట్లు
- 28 డిటిటల్ లైబ్రరీలకు : రూ.4.48 కోట్లు
- నియోజకవర్గంలో 36కి.మీ మేర 968 రోడ్డు పనులకు : రూ.44.77 కోట్లు
- పీఎంజీఎస్‌వై, ఈఏపీ నిధులతో 54 బీటీ, సీసీ రోడ్లకు : రూ.77.56కోట్లు

ఆస్పత్రుల అభివృద్ధి కోసం....



పట్టణంలోని ఏరియా ఆస్పత్రికోసం రూ.17కోట్లు, బైరెడ్డిపల్లెలో 24గంటల ఆస్పత్రి నిర్మాణానికి రూ.1.50 కోట్లు, పట్టణంలోని గంటావూరు, ఎద్దులసంత వీధిలో పట్టణ ఆస్పత్రుల నిర్మాణాలకు రూ.1.60 కోట్లు, నియోజకవర్గంలోని పెద్దపంజాణి, గంగవరం, రాయలపేట, వీకోట, కొలమాసనపల్లె, తీర్థం, పత్తికొండ పీహెచ్‌సీల అభివృద్ధికి రూ.1.93కోట్లు ఖర్చు చేసి ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది.

నాడు-నేడుతో పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట



నియోజకవర్గంలో నాడు-నేడు ఫేజ్-1 ద్వారా 113 బడులకు రూ.27.31కోట్లు వెచ్చించారు. ఫేజ్-2 ద్వారా 291 బడులకు రూ.118.06 కోట్లను ఖర్చు బెట్టారు. మొత్తం మీద 404 పాఠశాలలకు రూ.145.37 కోట్లు వెచ్చించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నియోజకవర్గంలోని మొత్తం బడుల్లో 48,200 మంది విద్యార్థులుండగా ఈ రెండేళ్లలో కొత్త అడ్మిషన్లు 3వేలు పెరిగి విద్యార్థుల సంఖ్య 51వేలకు చేరింది.

వైద్యరంగం బలోపేతం



ఏరియా ఆస్పత్రి ముందు ఎలా ఉండేదో నాకు తెలుసు. రోగులకు సౌకర్యాలు లేక గదుల్లో ఫ్యాన్లు లేక, తాగేందుకు మంచినీళ్లు లేక రోగులు ఎక్కువగా వస్తే వరండాలో ఉండడం చూశా. కానీ ఇప్పుడు మారిన ఆస్పత్రి, 108, 104, ఇంటివద్దకే వైద్యసేవలను చూస్తున్నా. ఏ మండలంలో చూసినా కొత్త బిల్డింగులు, అన్ని వ్యాధులకు ఆరోగ్యశ్రీ కింత చికిత్స..ఇంతకన్నా ఎవరయ్యా వైద్యానికి ప్రాముఖ్యతనిచ్చేది? –రెడ్డెప్పరెడ్డి, టీఎస్ అగ్రహారం, పలమనేరు

రైతులకు ఎంతో మేలు



గతంలో రైతులు పడిన కష్టాలు చూశా. ఇప్పుడు రైతులు పొందుతున్నన మేలును చూస్తున్నా. గ్రామంలోనే రైతుభరోసా కేంద్రం, అక్కడే ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు, పొలాలవద్దకొచ్చి సలహాలు-సూచనలు ఇవ్వడం, కొత్త పంటలు, నిండిన చెరువులు, బోర్లలో నీళ్లు, పచ్చటి పంటలు సంతోషంగా ఉంది. రైతులకు ఈ ప్రభుత్వం ఎంతో మేలు చేసింది. –గోవిందురెడ్డి, ఆదర్శ రైతు, బేరుపల్లె

ఇక్కడి బడులను చూసి ఆనందపడుతున్నా



నేను టీచర్‌గా పనిచేసి బడిలో పిల్లల కష్టాలు, సౌకర్యాలు లేని పాఠశాలలు చూసి ఎంతో బాధపడేవాణ్ని. కానీ ఇప్పుడు సర్కారు బడులు, విద్యార్థులను చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. విద్యతోనే వికాసం అని నమ్మిన పాలన ఇది.

–పుష్పరాజ్, విశ్రాంత టీచర్, పలమనేరు

ద్రౌపదీ ధర్మరాజుల మహోత్సవాలు ప్రారంభం

- ప్రత్యేక అలంకరణంతో ఆలయం ముస్తాబు

గుడుపల్లె: మండలంలో యామగానిపల్లెలోని శ్రీ ద్రౌపదీ ధర్మరాజుల మహాభారత మహోత్సవాలు ఆదివారం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో శోభాయమానంగా ముస్తాబు చేశారు. కుప్పం నియోజకవర్గంలోని 86 గ్రామాలకు సంబంధించిన వన్నె కుల క్షత్రియులు ఆలయ ఆవరణలో 18 రోజులు మహాభారత మహోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. పగలు హరికథా కాలక్షేపం, రాత్రి నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. 13న సోమవారం యయాతి చరిత్ర, 14న శంతన చరిత్ర భీష్మ ప్రతిజ్ఞ, 15న ధృతరాష్ట్ర పాండవులు, విదురుడి జననం, 16న పాండవ కౌరవ జననం, 17న పాండవ కౌరవ విద్యాభ్యాసం, ఏకలవ్యుని చరిత్ర, 18న ద్రౌపదీ జననం ఘట్టంపై హరికథ చెబుతారు. 19న నాటక ప్రదర్శన బకాసుర వధ ఘట్టంతో మొదలవుతంది. 20న ద్రౌపదీ కల్యాణం, 21న ద్రౌపది పూర్వ జన్మ వృత్తాంతం, 22న సుభద్ర కల్యాణోత్సవం, 23న ద్రౌపది అమ్మవారి ఉత్సవాలు, 24న అర్జున తపస్మాన్, రాత్రి పుష్పపల్లకి సేవ, 25న విరాటపర్వం కీచకవధ, 26న రథోత్సవం, అర్జునుడు ఆవుల తిప్పుట, 27న ఇలావంతుని బలి, 28న దుర్యోధన వధ, రాత్రి అగ్నిగుండం పచ్చిగెరిగె, 29న ద్రౌపదీ ధర్మరాజుల పట్టాభిషేకంతో ఈ మహోత్సవాలు పరిసమాప్తమవుతాయని నిర్వాహకులు తెలిపారు.



ధర్మరాజు విగ్రహం వద్ద కుండపై కత్తిని నిలబెట్టిన దృశ్యం



మహోత్సవాలకు విద్యుత్ అలంకరణతో ముస్తాబైన ధర్మరాజు ఆలయం

మహాభారత మహోత్సవాలకు శ్రీకారం

శ్రీ ద్రౌపది ధర్మరాజుల మహాభారత మహోత్సవాలు అంకుర్పాణంతో శ్రీకారం చుట్టారు. అనంతరం శ్రీ ధర్మరాజు మూల విగ్రహం వద్ద కుండ నిండుగా నీటి ఉంచి, దానికింద ఇసుకను ఎక్కువగా వేసి చుట్టూ నవధాన్యాల విత్తనాలు వేస్తారు. ధర్మరాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించి కడవపై కత్తిని ఏటవాలుగా నిలబెట్టారు. కత్తి సక్రమంగా నిలుచుకుని ఉంటే ఆ ఏడాది మహోత్సవాలు బాగా జరుగుతాయని భక్తుల నమ్మకం. ఉత్సవాల చివరి రోజున కత్తిని తొలగిస్తారు.

టీడీపీ ప్రలోభాల పర్వం

- రాయలపేటలో మిక్సీల పంపిణీ
- మహిళలకు చీరలు
- వైఎస్సార్‌సీపీ అసంతృప్తులకు గాలం

పలమనేరు: మాజీ మంత్రి అమరనాథరెడ్డి ఇలాఖాలో పచ్చనేతల ప్రలోభాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికే ఓటుకు రెండువేలు(ఎమ్మెల్యే అభ్యర్థి వెయ్యి, ఎంపీ అభ్యర్థి తరఫున వెయ్యి) ఓటర్లకు పంపిణీ చేసేశారు. అయితే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కేవలం 60 శాతం మందికి మాత్రమే టీడీపీ పంపిణీ చేసినట్టు సమాచారం. ఇందులో ఆ పార్టీకి చెందిన వారే పక్కా టీడీపీ సానుభూతిపరుల కుటుంబాలకు 1000మాత్రమే ఇవ్వడంతో కొన్ని గ్రామాల్లో టీడీపీ నాయకులపై అక్కడి ప్రజలే ఎదురుతిరిగినట్టు తెలుస్తోంది. మరోవైపు నగదు పంపిణీ చేసినా మహిళలు ఎక్కువశాతం వైఎస్సార్ సీపీకి అనుకూలంగా ఉన్నారనే సమాచారంతో వారిని ప్రసన్నం చేసుకునేందుకు చీరలను కూడా పంపిణీ చేసినట్టు సమాచారం. రాయలపేటలో మిక్సీలు పంపిణీ చేసినట్టు భోగట్టా. ఇక ఇవి గాక ఇప్పటికే కర్ణాటక మద్యం ఇక్కడ ఏరులై పారుతోంది. ఆదివారం కావడంతో ఎంపిక చేసుకున్న గ్రామాల్లో టీడీపీ నేతలు ఇంటికి కిలో మటన్, మద్యం బాటిళ్లను పంపిణీ చేసినట్టు తెలియవచ్చింది. ఇక యువకులకు ఆయా పంచాయతీల పచ్చనేతలు సండే స్పెషల్ డిన్నర్ పేరిట హంగామా చేశారు. నియోజకవర్గంలో ఓటు ఉండి బయటి ప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు ఇప్పటికే ఫోన్‌పే, గూగుల్‌పేల ద్వారా నగదును బదిలీ చేసినట్టు తెలిసింది. వైఎస్సార్‌సీపీలో ఉంటూ పార్టీకి దూరంగా ఉన్నవారి జాబితాను సిద్ధం చేసుకుని వారిని సైతం ప్రలోభాలకు గురి చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే విజ్ఞత కలిగిన ఓటర్లు మాత్రం డబ్బులు తీసుకుని తాము ఎవరికి ఓటేయాలో వారికే వేస్తామంటూ ఇప్పటికే నిర్ణయించుకున్నట్టు జనం నాడిని బట్టి తెలుస్తోంది.

ఓట్లేద్దాం రండి



పలమనేరులోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఎన్నికల సిబ్బంది

- పూర్తయిన ఓటర్ స్లిప్పుల పంపిణీ
- ఎన్నికల సామగ్రితో పోలింగ్ స్టేషన్లకు చేరిన సిబ్బంది
- ఏర్పాట్లను పరిశీలించిన పలమనేరు ఆర్డీఓ

పలమనేరు: సార్వత్రిక ఎన్నికలకు పలమనేరు నియోజకవర్గం సిద్ధమైంది. నియోజకవర్గ కేంద్రమైన మున్సిపాలిటీతోపాటు ఐదు మండలాల్లోని 288 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేశారు. బీఎల్వోలతో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్ స్లిప్పుల పంపిణీ కూడా ఇప్పటికే పూర్తయింది. ఆదివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎన్నికల సిబ్బందికి ఏర్పాటు చేసిన రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద రిటర్నింగ్ ఆఫీసర్, స్థానిక ఆర్డీఓ మనోజ్‌రెడ్డి పర్యవేక్షణలో సిబ్బందికి ఎన్నికల సామగ్రి, ఈవీఎంలను అందజేశారు. తమకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. తొలుత ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమం, మాక్ పోలింగ్ నిర్వహించారు. ఐదు మండలాలకు సంబంధించి మొత్తం 288 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి.



రిసెప్షన్ సెంటర్ వద్ద బూత్‌ల వారీ వివరాలు చూసుకుంటున్న ఉద్యోగులు

భారీగా పోలీసు బలగాలు

నియోజకవర్గంలో మొత్తం 288 బూత్‌లకు 34 రూట్లుగా విభజించినట్టు సీఐ చంద్రశేఖర్ తెలిపారు. ఒక అడిషనల్ ఎస్పీ, ఒక డీఎస్పీ, ఆరుగురు సీఐలు, 15మంది ఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు50మంది, కానిస్టేబుళ్ళు, హోంగార్డులు 96 మంది , కేంద్ర బలగాలు 106, స్ట్రైకింగ్ ఫోర్స్ 10 దాకా ఉన్నాయి.ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని ఆర్డీఓ చెప్పారు.

మండలం	మొత్తం బూత్‌లు	ఓటర్లు
పెద్దపంజాణి	49	44,577
గంగవరం	51	43,655
బైరెడ్డిపల్లె	48	43,375
వీ.కోట	70	70,330
పలమనేరు (అర్బన్)	42	42,357
పలమనేరు	28	23,602
మొత్తం	288	2,67,896

ఇందులో పీఅండ్‌డీ ఓటర్లు	3,852
సర్వీస్ ఓటర్లు	239
18,19 ఎలక్ట్రోరల్స్	6578
85ప్లస్ ఎలక్ట్రోరల్స్	535
ప్రిసైడింగ్ ఆఫీసర్లు :	306
ఏపీవోలు :	334
ఓపీవోలు :	1347
మైక్రోఅబ్‌జర్వర్లు :	103
వైబ్‌కాస్టింగ్ బూత్‌లు :	288
వీడియో రికార్డింగ్ :	288
సెక్టోరల్ ఆఫీసర్లు :	35
మొత్తం రూట్లు :	34
బ్యాలెట్ యూనిట్లు :	369
కంట్రోల్‌యూనిట్స్ :	354
వీవీపాట్‌లు :	393
బరిలోని మొత్తం అభ్యర్థులు :	14మంది

కుప్పం నియోజకవర్గంలో..



ఎన్నికల సామగ్రితో పోలింగ్ బూత్‌లకు వెళ్తున్న సిబ్బంది



పోలింగ్ సామగ్రి కోసం వేచి ఉన్న సిబ్బంది.

కుప్పం: కుప్పం నియోజకవర్గంలో 243 బూత్‌లకుగాను 1,780 మంది ఎన్నికల సిబ్బంది ఎన్నికల కమిషన్ నియమించింది. ఆదివారం స్థానిక ఎంఎఫ్‌సీ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పోలింగ్ సిబ్బందికి శిక్షణ వచ్చి పోలింగ్ సామగ్రి అందజేశారు. దీంతో ఆయా పోలింగ్ బూత్‌లకు ప్రత్యేక బస్సుల్లో సిబ్బంది చేరుకుని అవసరమైన ఏర్పాటు చేసుకున్నారు. 243 బూత్‌లలో భారీ ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. 450 మంది పోలీసులు, 180 మంది సీఆర్‌పీఎఫ్‌లతో పాటు వందమంది తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి ప్రత్యేకంగా పోలీసులను నియమించారు.

క్లుప్తంగా

ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు



ప్రత్యేక అలంకరణలో ఆదిశంకరాచార్యుల విగ్రహం

పుంగనూరు: పట్టణంలోని బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. సంఘ ప్రతినిధులు రామమూర్తి, రామకృష్ణ, ఫణిభాస్కర్, మురళి, శశికుమార్ ఆధ్వర్యంలో శంకరాచార్యుల కాంస్య విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలతో అలంకరించారు. శంకరాచార్యుల ఆశయాలను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు జీఆర్.నారాయణ, టీపీఎస్.ప్రసాద్, గిరి, అశ్వర్థ, వేణు, మహేష్, వివేక్, కుమార్, వినోద్, రాజేష్ పాల్గొన్నారు.



జయంతి నిర్వహిస్తున్న బ్రాహ్మణ సంఘ నేతలు

కాణిపాకంలో..

కాణిపాకం: కాణిపాకంలోని వరసిద్ధి వినాయకస్వామి ఆలయ కల్యాణవేదికలో ఆదివారం ఆదిశంకరచార్యుల జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. అలాగే శ్రీదేవిభూదేవి సమేత వరదరాజస్వామి ఆలయంలో రామానుజాచార్యుల జయంతిని వైభవంగా చేశారు.

స్కూటర్ మెకానిక్‌కు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

బంగారుపాళెం: రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన స్కూటర్ మెకానిక్‌కు ఆదివారం మెకానిక్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. తుంబకుప్పం గ్రామానికి చెందిన రాజా బంగారుపాళెంలో స్కూటర్ మెకానిక్. గత ఆదివారం చిత్తూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. రాజాకు చిత్తూరు, బంగారుపాళెం స్కూటర్ మెకానిక్స్ అసోషియేషన్ తరఫున రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.

గంగమ్మకు పూజలు



విశేషలంకరణలో గంగమ్మ

బంగారుపాళెం: మండలంలోని పెరుమాళ్లపల్లెలో ఆదివారం గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి వార్షిక పూజాకార్యక్రమంలో భాగంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం అమ్మవారి మూల విగ్రహాన్ని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

రామానుజాచార్య జయంతి ఉత్సవాలు



ప్రత్యేక అలంకరణలో రామానుజాచార్య విగ్రహం

గుడుపల్లె: శ్రీ రామానుజాచార్య జయంతి ఉత్సవాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. మండలంలో కనమనపల్లెలోని శ్రీదేవి భూదేవి శ్రీనివాసస్వామి ఆలయంలో శ్రీ రామానుజాచార్య విగ్రహాలను ప్రత్యేకంగా వివిధ రూపాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వేద పండితుల మంత్రోచ్చరణ, మంగళవాయిద్యాల హోరు నడుమ ఆలయం చుట్టూ ఉత్సవ మూర్తులను ఊరేగించారు. రామానుజాచార్యుల విరోచిత కీర్తనలు ఆలపించారు. భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు.

శ్రీవారి దర్శనానికి 16 గంటలు

తిరుమల: తిరుమలలో శ్రీవారి దర్శనానికి 16 గంటల సమయం పడుతోంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు నిండాయి. క్యూ ఏటీసీ సర్కిల్ వద్దకు చేరుకుంది. శనివారం అర్ధరాత్రి వరకు 76,945 మంది స్వామివారిని దర్శించుకోగా 33,844 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ. 2.67 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టికెట్లు లేని భక్తులకు 16 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

ఐదేళ్లలో అభివృద్ధి పరుగులు



బోయకొండ ఆలయ ముఖచిత్రం

ఇదే కదా అభివృద్ధి

ఈప్రభుత్వంలో అభివద్ధి పనులు పరుగులు పెట్టాయి. ఐదేళ్లలో అన్ని విధాలుగా కొత్త రూపం సంతరించుకుంది. నాడునేడుతో బాగుపడ్డాయి. ఆస్పత్రిలో సైతం రూపురేఖలను మార్చేశారు. అన్ని రకాలుగా వసతులు కల్పించారు. రోడ్లు కాలువలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూశారు. సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేశారు. దీంతో ప్రజాసేవలు సులభతరమయ్యాయి. రైతు భరోసా కేంద్రాలతో అండగా నిలిచారు. తద్వారా అన్ని రకాలుగా ప్రజలకు ఈ ప్రభుత్వంలో మేలు జరిగింది. కరోనా వంటి విపత్తు సమయంలో ఆదుకుంది. మేలు చేసిన ప్రభుత్వాన్ని గుర్తించి.. ఈ ఎన్నికల్లో ఓటు వేస్తామని జనం గొంతు విప్పుతోంది. – సాక్షి నెట్‌వర్క్



సింగిరిగుంటలో వైఎస్సార్ విలేజ్ క్లినిక్



పుంగనూరులో నాడు-నేడుతో మారిన బసవరాజా పాఠశాల



నూతనంగా నిర్మించిన ఎంపీడీఓ కార్యాలయం

నాడు నేడుతో మారిన రూపురేఖలు..



గతంలో ప్రభుత్వ పాఠశాలలు, వైద్యసౌకర్యాలు అభివృద్ధిచెందలేదు. ఈ ప్రభుత్వంలో నాడు–నేడులో పాఠశాలల రూపురేఖలే మారిపోయాయి. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నాయి. అదేవిధంగా ఆస్పత్రులను అభివృద్ధి చేశారు. చదువు, వైద్యంపై ఈ ప్రభుత్వం భరోసా ఇచ్చింది. ప్రజాసంక్షేమం కోరే నాయకుడే రావాలి.

– సి.ఉదయకుమార్, కల్లూరు,పులిచెర్ల మండలం

ఆరోగ్యశ్రీతో కంటిచూపు..



నాకు కంటి చూపును ప్రభుత్వం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రసాదించింది. కంటి జబ్బుతో ఇబ్బందులు పడుతున్న నాకు 104 సిబ్బంది గుర్తించి ఆస్పత్రికి తరలించారు. ఆర్థిక స్థోమత లేని నాకు ఆరోగ్యశ్రీలో ఆపరేషన్ చేయించి, కంటి చూపు ప్రసాదించిన ప్రభుత్వానికి మా కుటుంబం రుణపడి ఉంటాం.

– జి.సూరి, వనమలదిన్నె

ప్రజాసంక్షేమం కోరే ప్రభుత్వానికే మా ఓటు



కరోనా సమయంలో మమ్మల్ని ఈ ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంది. ఏరాష్ట్రంలో లేనివిధంగా కరోనా సమయంలో కంటికి రెప్పలా కాపాడింది. ఆసమయంలోనూ మాకు అన్ని సంక్షేమ పథకాలు అందాయి. ప్రజాసంక్షేమం కోరే ప్రభుత్వానికే మేము ఓటు వేస్తాం.

– సి.వెంకటముని, మతుకువారిపల్లె

సంక్షేమం, అభివృద్ధికే మద్దతు



మాఊరును అభివృద్ధి చేసిన నేతలకు, ప్రభుత్వానికి ఓటువేస్తాం. నేనెప్పుడు ఊహించలేదు ఇలా రోడ్లు వేస్తారని, ప్రభుత్వ కార్యాలయాలు కట్టి ప్రభుత్వ సేవలను మా ఇంటికే వచ్చేలా చేస్తారని అనుకోలేదు. అన్నిరకాలుగా అభివృద్ధిచేసి ఆదుకుంటున్న వారికే ఓటువేస్తాం.

– రమణారెడ్డి, పెద్దకొండామర్రి, చౌడేపల్లె మండలం.

ప్రజల క్షేమాన్ని కోరే నాయకుడు రావాలి



కరోనా కష్టకాలంలోనూ ఈప్రభుత్వం ప్రజలను ఆదుకుంది. ఇబ్బందులు ఉన్నప్పటికీ మాకు సంక్షేమ పథకాలను అందించింది. ఏ రాష్ట్రంలో లేని విదంగా ప్రభుత్వం కరోనాలో ప్రజలను ఆదుకుంది. ప్రజలను కరోనా నుంచి కాపాడి ప్రాణభిక్ష పెట్టింది. ప్రజాసంక్షేమాన్ని కోరే నాయకుడే గెలవాలి.

– చిన్నమ్మ, బంగారుపాళెం

గ్రామాల రూపురేఖలు మారాయి..



ప్రభుత్వం నాడు–నేడు గ్రామాల రూపురేఖలను మార్చింది. గ్రామాల్లో వచ్చిన మార్పులు చూస్తుంటే ఆనందంగా ఉంది. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే సేవలు అందుతుండడం సంతోషం. గతంలో మండల కేంద్రాలకు వెళ్లి అవస్థలు పడేవారు. వలంటీర్లు ఇంటికి వెళ్లి సేవలు అందిస్తున్నారు. అభివృద్ధిని కోరే వారికి ఓటు వేస్తాం.

– దీప, ఎస్ఆర్ఐ, పెరుమాళ్లపల్లె, బంగారుపాళెం

సేవలు వెల కట్టలేనివి..



కరోనా వచ్చి ప్రాణాపాయ స్థితికి చేరుకున్నా. మా కుటుంబ సభ్యులు కూడా దగ్గరకు రాని సమయంలో ఈప్రభుత్వం చేసిన సాయం, సేవలు వెలకట్టలేనివి. ప్రతిరోజూ పౌష్టికాహారం ఆహారంతో పాటు, మందులు అందజేశారు. కుటుంబసభ్యులకు తోడుగా నిలిచారు. కరోనా సమయంలో ఈప్రభుత్వం చేసిన మేలును మరువలేం. మేలు చేసిన వారికే మా ఓటు.

– అంజనేయులు శెట్టి, ఐరాల

కరోనాలో అండగా ఈ ప్రభుత్వం



కరోన కష్టకాలంలో ప్రభుత్వం మాకు అండదండగా నిలిచింది. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని కరోనాలో ప్రాణాలతో బయటపడతామని భయపడ్డాం. కానీ ఈప్రభుత్వం అన్ని విధాల ఆదుకొని ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా కాపాడింది. సంక్షేమం, అభివృద్ధిని పట్టించుకునే ప్రభుత్వానికు మా ఓటు.

– సుబ్రహ్మణ్యం, మొదలపల్లి,తవణంపల్లి

పోలింగ్‌కు సర్వం సిద్ధం

- ఓట్లు స్వేచ్ఛగా వేసేందుకు చర్యలు
- మొత్తం ఓటర్లు: 2,38,868
- ఆర్వో మధుసూదన్‌రెడ్డి





పోలింగ్ సామగ్రిని సిద్ధం చేసుకుంటున్న సిబ్బంది

పుంగనూరు: పుంగనూరు నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఆర్వో మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో సిబ్బందికి ఈవీఎంలు పంపిణీ చేశారు. ఆర్వో మాట్లాడుతూ ఎమ్మెల్యే పదవికి ఎనిమిది మంది పోటీలో ఉన్నట్లు తెలిపారు. ఇందుకుగాను 265 పోలింగ్ కేంద్రాలలో మొత్తం 2,38,868 ఓటర్లు తమ ఓటును వేయనున్నట్లు తెలిపారు. ఇందులో పురుషులు :1,17,072, అలాగే స్త్రీలు :1,21,791, ట్రాన్స్‌జెండర్‌లు ఐదుగురు ఉన్నారని తెలిపారు. పోలింగ్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. పోలింగ్‌ను వెబ్‌కాస్టింగ్, వీడియో రికార్డింగ్‌తో నమోదు చేస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పూర్తి శాంతియుత వాతావరణంలో పోలింగ్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

ఎన్నికల సిబ్బంది..

నియోజకవర్గంలోని పుంగనూరు మున్సిపాలిటీ, రూరల్ మండలం, చౌడేపల్లె, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచెర్ల మండలాల్లోని 265 పోలింగ్ కేంద్రాలలో ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఇందుకుగాను మొత్తం 1,962 మందిని నియమించారు. ఇందులో పీఓలు 289 మంది, ఏపీఓలు 312 మంది, ఓపీవోలు 1,245 మంది ఉన్నారు. సెక్టోరియల్ ఆఫీసర్లు 31 మంది, సూక్ష్మపరిశీలకులు 116 మందిని నియమించారు. 28 రూట్లు, 8 సెక్టార్ రూట్లు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో అన్ని పోలింగ్ కేంద్రాలకుగాను మొత్తం పోలీసులు 638 మందిని నియమించారు. ఇందులో ట్రైనీ ఎస్పీతో పాటు ఏఎస్పీ సుబ్బరాజు, డీఎస్పీ మహబూబ్‌బాషాతో పాటు ఆరుగురు సీఐలు, ఏడుగురు ఎస్ఐలు, 45 మంది ఏఎస్ఐలు ఉన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఇద్దరు పోలీసులను నియమించారు.

తరలివెళ్లిన సిబ్బంది..

పుంగనూరు నుంచి ఆయా పోలిం కేంద్రాలకు అధికారులు, సిబ్బంది, పోలీసులు తమ పోలింగ్ సామగ్రిని తీసుకుని బస్సుల్లో వెళ్లారు. పూర్తి భద్రత నడుమ పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను, వీవీప్యాట్లు తీసుకెళ్లారు. ఒకొక్క పోలింగ్ కేంద్రంలో పీఓ, ఏపీఓతో పాటు సహాయకులు నలుగురు వెళ్లారు. పోలీసులు ఒక్కొక్క కేంద్రానికి ఇద్దరు, నలుగురు చొప్పున నియమించారు.

చంటి బిడ్డలతో విధులకు....

పుంగనూరు నియోజకవర్గ ఎన్నికల విధుల కోసం బయట ప్రాంతాల నుంచి చంటి బిడ్డలతో మహిళా ఉద్యోగులు హాజరుకావడం జరిగింది. ఎండ తీవ్రతకు తట్టుకోలేక చిన్నారుల కష్టాలు వర్ణణాతీతం. ఆ ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు సైతం వారికి సహాయకులుగా రావడం జరిగింది.

సదుంలో..

సదుం: మండలంలో పోలింగ్‌కు సర్వం సిద్ధం చేశారు. 33 బూత్‌లలో 27 వేల 925 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 13 వేల 749 మంది పురుషులు, 14 వేల 175 మంది మహిళలు, ఇతరులు ఒకరు ఉన్నారు. పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ఆదివారం సాయంత్రం చేరుకున్నారు. ఎర్రాతివారిపల్లె బూత్‌లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): నేడు జరగనున్న ఎన్నికలకు సర్వంసిద్ధం చేశారు. మండలంలోని 37 పోలింగ్ బూత్‌లకు ఇప్పటికే ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్ఐ రవిప్రకాష్‌రెడ్డి తెలిపారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండలంలో 22476 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 10.968 మంది ఓటర్లు, 11.508 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. వీరికిగాను 27 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 27 పోలింగ్ కేంద్రాలకు 260 మంది పోలింగ్ అధికారులను నియమించారు. వీరితోపాటు బీఎల్‌వోలు, వీఆర్వోలు, మైక్రో అబ్జరర్లు, ఫోటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఉన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలోను వెబ్‌కాస్ట్‌ను ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాలలోను కేంద్ర బలగాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలకు ఈవీఎం బ్యాక్స్‌లను తరలించారు. ఆదివారం పోలింగ్ కేంద్రాలను కల్లూరు సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ సుకుమార్ పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు.



ఈవీఎంలు తీసుకెళుతున్న సిబ్బంది



సిద్ధంగా బస్సులు



సదుంలో ఏర్పాట్లు చేసుకుంటున్న సిబ్బంది



సదుం: పర్యవేక్షణ చేస్తున్న నోడల్ ఆఫీసర్



కల్లూరు హైస్కూల్లో హాజరైన సిబ్బంది



రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో సిబ్బంది

పోలింగ్‌కు వేళాయే..





పోలింగ్ బూత్ వద్ద ఏర్పాట్లు

- 262 కేంద్రాల్లో ఎన్నికలు
- పకడ్బందీగా నిర్వహణ
- ఆర్వో చిన్నయ్య



బంగారుపాళెం: ఎంపీపీ స్కూల్ పోలింగ్ కేంద్రం

పూతలపట్టు: సోమవారం సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. పూతలపట్టు నియోజకవర్గంలో 262 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటును వినియోగించుకోవడానికి సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆర్వో చిన్నయ్య తెలిపారు. ఆదివారం నియోజకవర్గంలోని 262 పోలింగ్ కేంద్రాల్లో ముందస్తుగా ఓటర్లకు తాగునీరు, మరుగుదొడ్లు, ప్రథమ చికిత్స వంటి సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో 2,20,999 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అందులో స్త్రీలు 1,12,181, పురుషులు 1,08,811, ఇతరులు 7గురు వినియోగించుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 262 పోలింగ్ కేంద్రాల్లో 1,887 మంది పోలింగ్ అధికారులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఐరాల, తవణంపల్లి, యాదమరి, బంగారుపాళ్యం, పూతలపట్టు మండలాలలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటరు తప్పనిసరిగా ఓటరు కార్డును తీసుకుని రావాలని తెలిపారు. పోలింగ్ పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. అలా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటర్ల వద్ద ప్రచారాలు, బహుమతులు, నగదు వంటివి అందించకూడదని తెలిపారు. ఆ విధంగా కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల అధికారులకు ఆయన సూచించారు. 144 సెక్షన్ అమలులో ఉండడంతో ఎన్నికల కమిషన్ నియమావళికి విరుద్ధంగా పాల్పడితే చర్యలు తప్పవని తెలిపారు.

బంగారుపాళెంలో..

బంగారుపాళెం: సార్వత్రిక ఎన్నికలకు ఆదివారం అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. మండలంలో 68 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎన్నికల సామగ్రితో పాటు అధికారులు సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. సెక్టోరియల్ అధికారులు ప్రత్యేక బస్సులలో ఎన్నికల సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. సోమవారం ఎన్నికల నిర్వాహణకు సంబందించి ఏర్పాట్లను చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓట్లు వేసేందుకు ఓటర్లకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. మండలంలో మొత్తం 59,036 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 28,942. మహిళలు 30,092, ఇతర ఓటర్లు ఇద్దరు ఉన్నారు. ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

ద్రౌపదీ ధర్మరాజుల మహోత్సవాలు ప్రారంభం





ధర్మరాజు విగ్రహం వద్ద కడవపై కత్తిని నిలబెట్టిన దృశ్యం, ధర్మరాజు ఆలయం

గుడుపల్లె: మండలంలో యామగానిపల్లెలోని ద్రౌపదీ ధర్మరాజుల మహాభారత మహోత్సవాలు ఆదివారం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. అలయాన్ని విద్యుత్ దీపాలతో శోభాయమానంగా ముస్తాబు చేశారు. కు ప్పం నియోజకవర్గంలోని 86 గ్రామాల కు సంబంధించిన వన్నెకుల క్షత్రియు లు ఆలయ ఆవరణలో 18 రోజులు మహాభారత మహోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. పగలు హరికథా కాలక్షేపం, రాత్రి నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. 13న సోమవారం యయాతి చరిత్ర, 14న శంతన చరిత్ర భీష్మ ప్రతిజ్ఞ, 15న ధృతరాష్ట్ర పాండవులు, విదురుడి జననం, 16న పాండవ కౌరవ జననం, 17న పాండవ కౌరవ విద్యాభ్యాసం, ఏకలవ్యుని చరిత్ర, 18న ద్రౌపదీ జననం ఘట్టంపై హరికథ చెబుతారు. 19న నాటక ప్రదర్శన బకాసుర వధ ఘట్టంతో మొదలవుతంది. 20న ద్రౌపదీ కల్యాణం, 21న ద్రౌపది పూర్వ జన్మ వృత్తాంతం, 22న సుభద్ర కల్యాణోత్సవం, 23న ద్రౌపది అమ్మవారి ఉత్సవాలు, 24న అర్జున తపస్మాన్, రాత్రి పుష్పపల్లకి సేవ, 25న విరాటపర్వం కీచకవధ, 26న రథోత్సవం, అర్జునుడు ఆవుల తిప్పుట, 27న ఇలావంతుని బలి, 28న దుర్యోధన వధ, రాత్రి అగ్నిగుండం పచ్చిగెరిగె, 29న ద్రౌపదీ ధర్మరాజుల పట్టాభిషేకంతో ఈ మహోత్సవాలు పరిసమాప్తమవుతాయని నిర్వాహకులు తెలిపారు.

మహాభారత మహోత్సవాలకు శ్రీకారం

మహోత్సవాలకు అంకుర్పాణంతో శ్రీకారం చుట్టారు. అనంతరం ధర్మరాజు మూల విగ్రహం వద్ద కుండ నిండుగా నీటిని ఉంచి, దానికింద ఇసుకను ఎక్కువ వేసి చుట్టూ నవధాన్యాల విత్తనాలు వేస్తారు. ధర్మరాజుకు పూజలు నిర్వహించి కడవపై కత్తిని ఏటవాలుగా నిలబెట్టారు. కత్తి సక్రమంగా నిలుచుకుని ఉంటే ఆ ఏడాది మహోత్సవాలు బాగా జరుగుతాయని భక్తుల నమ్మకం.

ఒక ఈతలో ఐదు మేకపిల్లలకు జన్మ!



ఐదు పిల్లలతో తల్లి మేక

రొంపిచెర్ల: ఒకే ఈతలో మేక ఐదు పిల్లలను ఈనిన సంఘటన రొంపిచెర్ల మోటుమల్లెల గ్రామ పంచాయతీ నగిరి దళితవాడలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు.. రైతు గాలి శ్రీనివాసులు మూగజీవాల పెంపకంపై ఆధారపడి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇంట్లో ఉన్న 20 మేకలను మూడు నెలల క్రితం విక్రయించారు. ఒక మేకను మాత్రం మూడు నెలలుగా మేపుతున్నాడు. ఆ మేక ఆదివారం రాత్రి ఐదు మేక పిల్లలను ఈనింది. వీటిలో నాలుగు మగవి, ఒక ఆడ మేక పిల్ల ఉన్నాయి. మొదటి ఈతలో రెండు, రెండవ ఈతలో మూడు పిల్లల్ని ఈనిన మేక మూడవ ఈతలో ఏకంగా ఐదు పిల్లలను ఈనడం గమనార్హం! మేక పిల్లలన్నీ ఆరోగ్యంగా ఉన్నాయి. అయితే అవి చాలా తక్కువ బరువుతో ఉన్నాయి. విషయం తెలిసి చుట్టుపక్క గ్రామస్తులు, స్థానికులు వీటిని చూసేందుకు ఆసక్తిగా వచ్చి నగిరి దళితవాడకు వెళ్తున్నారు.